# అపొస్తలుల కార్యములు – సేవచేయడానికి మార్గదర్శక సూత్రాలు

పిల్లలకు బోధించేవారు L2a పాఠాన్ని చదవాలి

**ప్రార్థన :** "ప్రభువా, యేసును గూర్చి సాక్షులుగా నిలబడడానికి, నీవు మాకు అ॥కా॥ 1:8లో వాగ్దానం చేసినట్టుగా నీ పరిశుద్ధాత్మశక్తి నివ్వు".

**1. దేవుని వాక్యంతో మీ మనసును, హృదయాన్ని సిద్ధపర్చుకొండి.**

ఒక సువార్తను కూడా వ్రాసిన లూకా, అపొస్తలుల కార్యములు అనే గ్రంథంలో యెరూషలేములో సంఘమెలా ప్రారంభమయ్యిందో ఆ తర్వాత యూదులు మరియు అన్యుల మధ్య రోమా సామ్రాజ్యమంతా విస్తరించి, ఆసియా, ఆఫ్రికా మరియు ఐరోపా ఖండాలకు ఎలా వ్యాపించిందో వివరించాడు.




**అపొ.కా. 1 అధ్యాయం చదవండి.** దేవుని రాజ్యాన్ని విస్తరింపచేయడానికి మనకు రావల్సిన శక్తి ఎక్కడ లభిస్తుందో 1–8 వచనాలలో కనుగొనండి.

**అపొ.కా. 1:8**లో వారు పరిశుద్ధాత్మశక్తితో యేసును ఏ నాలుగు స్థలాలలో ప్రకటించారో చూడండి.

1. **యెరూషలేం :** మనం నివసించే సమాజాన్ని సూచిస్తుంది. మీ "యెరూషలేం" ఏది?
2. **యూదయ :** మన సమీపంలో నివసించే మన సంస్కృతికే చెందిన వారిని సూచిస్తుంది. మీ "యూదయ" ఎక్కడుంది?
3. **సమరయ :** మనవంటి సంప్రదాయాలనే కలిగిన సమీపస్తులను సూచిస్తుంది. మీ "సమరయులు" ఎవరు?
4. **భూదిగంతములు :** అంటే అతిదూర ప్రాంతంలో ఉండి అందరి నిర్లక్ష్యానికి గురి అయినవారు. మీరు వారివద్దకు వెళ్ళాలని దేవుడు కోరుతున్నాడు.

యేసు వాగ్దానం చేసిన పరిశుద్ధాత్మ కొరకు వేచిచూస్తూ అపొస్తలులు ఏం చేస్తున్నారో **అపొ.కా. 1:14లో చూడండి.**

చదవండి **అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం** : ఆశగా ఎదురుచూస్తున్న శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడిన తర్వాత జరిగిన సంఘటనలు ఈ వాక్యభాగంలో ఉన్నాయి. పరిశుద్ధాత్ముడు వారిని కేవలం ఒక అద్భుతమైన అనుభవం కొరకే నింపాడా లేక సాక్షులుగా నిలబడేలా సహాయం చేయడానికా?

- **అపొ.కా. 2:24–32 :** యేసు మరణ వృత్తాంతం మరియు పేతురు చేసిన శక్తివంతమైన ప్రసంగం ఈ భాగంలోని ప్రధానాంశం.
- **అపొ.కా. 2:37–47 :** యేసు ఆజ్ఞలకు లోబడుతూ విశ్వాసులు వెంటనే చేసిన ఏడు పనులను ఈ భాగంలో చూడవచ్చు.

అపొస్తలుల కార్యముల గ్రంథలో కనిపించే ఇతర అంశాలు :

3వ అధ్యాయం : మనం యేసు నామంలో ప్రార్ధించినప్పుడు, దేవుడేమి చేస్తాడని మనం అపేక్షించవచ్చు.

4వ అధ్యాయం : కౄరమైన అధికారం లేదా ప్రభుత్వం మనలను భయపెట్టినప్పుడు మనం ఏం చేయవచ్చు.

5వ అధ్యాయం : తనతో అబద్ధమాడిన వారిని దేవుడేమి చేశాడు.

6వ అధ్యాయం : అవసరతలో ఉన్న వారిని ఆదుకోవడానికి సంఘం ఏం చేసింది?

7వ అధ్యాయం : స్తెఫను ఇశ్రాయేలీయుల చరిత్రను వివరించిన విధానం, దానివల్ల కోపోద్రేకులైన నాయకులు అతనిపట్ల ప్రవర్తించిన తీరు.

8వ అధ్యాయం : సమరయలో ఫిలిప్పు దేవుని పనిని ఎలా ప్రారంభించాడు. మరియు అపొస్తలులకు సీమోను డబ్బు ఎందుకు ఇవ్వజూపాడు.

9వ అధ్యాయం : క్రైస్తవుల యొక్క అతి ప్రబలమైన మానవ శత్రువు పశ్చాత్తాపపడేటట్టు దేవుడెలా చేశాడు.

10–11వ అధ్యాయాలు : అన్యులు కూడ పరిశుద్ధాత్మను పొందారని విశ్వాసులైన యూదులు నమ్మేలా దేవుడేమి చేశాడు.

12వ అధ్యాయం : రాజైన హేరోదు యాకోబు పట్ల ఎలా ప్రవర్తించాడు. పేతురు హేరోదు నుండి ఏ విధంగా తప్పించుకొన్నాడు.

13–14వ అధ్యాయాలు : పౌలును దూరప్రాంతాలకు ఎవరు పంపారు. అతనితో ఎవరు వెళ్ళారు వారు విశ్వాసులను ఏ విధంగా నడిపించారు.

15వ అధ్యాయం : పాతనిబంధన నియమాలను పాటించని అన్య విశ్వాసులను అంగీకరించడానికి దేవుడు యూదులకెలా సహాయపడ్డాడు.

16వ అధ్యాయం : ఐరోపాలోని ఫిలిప్పీలో మొదటి సంఘం ఎలా ప్రారంభించబడింది. పౌలు చెఱసాల అధికారికి ఏమి వాగ్దానం చేశాడు.

17వ అధ్యాయం : పౌలు సందేశాన్ని యూదులు వేరువేరు విధాలుగా పొందుట.

18వ అధ్యాయం : కొరింథులో ఉన్నప్పుడు పౌలు ఎవరిమీదా ఆధారపడకుండా ఉండడానికి ఏం చేశాడు. అతడు ఎవరి దగ్గరైతే పనిచేస్తున్నాడో వారు అపొల్లో కొరకు ఏం చేసారు?

19–20 అధ్యాయాలు : ఎఫెసిలో జరిగిన అనేక సంఘటనలు అల్లరికి కారణం మరియు నక్కలనుగూర్చి అతడుచేసిన హెచ్చరిక.

21–28 అధ్యాయాలు : యెరూషలేంలో పౌలు ఎందుకు బంధించబడ్డాడు. అతడు అనుభవించిన శ్రమలు మరియు రోమాకు వెళ్ళే దారిలో జరిగిన విషయాలు.

**2. రాబోయే వారంలో మీ సంఘం అపొస్తలుల మాదిరిని అనుసరిస్తూ చేపట్టవల్సిన కార్యక్రమాలను రూపొందించుకొండి.**

- క్రీస్తునెరుగని వారికి ఆయనను గూర్చి సాక్ష్యమివ్వడానికి విశ్వాసులను సిద్ధపర్చండి.
- అపొస్తలులు చేసినట్టుగా ప్రార్థనా పూర్వకంగా, పరిశుద్ధాత్మ శక్తితో ఆ పని చేయడానికి వారికి సహాయం చేయండి.
- మీ "యూదయ" "సమరయ" మరియు "యెరూషలేం"లలో పనిచేయడానికి దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేసుకోండి.

**3. మీ తోటి పనివారితో కలిసి రాబోవు ఆరాధనా కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు అలవాట్లకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

సాక్ష్యమివ్వడానికి సిద్ధపర్చండి : ఆరాధన సమయంలో మీ సంఘంలోని విశ్వాసులు యేసును గూర్చి శక్తివంతంగా సాక్ష్యమివ్వడానికి వారిని సిద్ధపర్చండి. అపో.కా. 1:8 చదివి వినిపిస్తూ దానిలోని రెండు విషయాలను జాగ్రత్తగా వినమని చెప్పండి.

- పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి ఇతరులకు చెప్పడానికి కావల్సిన శక్తి మనకు ఎక్కడ నుండి లభిస్తుంది.
- పరిశుద్ధాత్మశక్తితో నింపబడిన అపొస్తలులు ఏ నాలుగు ప్రాంతాలలో యేసును ప్రకటించారు.
- మీరు చదివిన తర్వాత, వారు పై రెండు ప్రశ్నలకు సమాధానమిచ్చి వాటిని గూర్చి వివరంగా మాట్లాడగలిగితే మాట్లాడవచ్చు.

**ప్రశ్న :** అపొస్తలులు యేసును గూర్చి సాక్ష్యమిచ్చిన నాలుగు ప్రదేశాలను మనమే విధంగా అన్వయించుకోవచ్చు (జవాబులు 1 భాగంలో ఉన్నాయి) తర్వాత మీ "యూదయ" "సమరయ"లలో క్రీస్తు నెరుగకుండా ఉన్నవారి కొరకు ప్రార్థించండి.

పిల్లలు తాము తయారుచేసిన నాటికను, కవితలు, ప్రశ్నలు మొదలైన అంశాలను ప్రదర్శించాలి.

**కంఠత వాక్యం :** అపొస్తలుల కార్యములు 1:8

యేసు ప్రభువును గూర్చి చెప్పడానికి ఎవరెవరిని దర్శించాలని మీరు మీ తోటి పనివారితో కలిసి నిర్ణయించుకున్నారో వివరరంగా తెలుపండి. దాని కొరకు కావలసిన ఏర్పాట్లు చేసుకొండి. వారు దర్శించబోతున్న వారిని గూర్చి విశ్వాసులు మాట్లాడుకునేలా చూడండి.

నూతన విశ్వాసులు యేసు ఇచ్చిన ప్రాథమిక ఆజ్ఞలకు లోబడేలా వారికి సహాయపడండి. యేసు ఆజ్ఞలకు లోబడడానికి యెరూషలేంలోని 3000 మంది నూతన విశ్వాసులు ఏం చేశారో వినమని చెప్పి అపో.కా. 2:37–47చదివి వినిపించండి. మీ సహాయకులు మాటలు లేకుండా సైగల ద్వారా వారు చేసిన ఏడు పనులు చూపించినప్పుడు అవి ఏమిటో ఊహించి చెప్పమని విశ్వాసులనడగండి.

**1. పశ్చాత్తాపం :** మాట్లాడకుండా "పశ్చాత్తాపం" అంటే ఏమిటో సైగల ద్వారా చూపెట్టడానికి ఇద్దరిని సిద్ధపర్చండి.

- గదిలో ఒక మూలనుండి ఒక వ్యక్తి చేతులు చాస్తూ (హేళన చేస్తూ) సాతానువలె మరొక వ్యక్తిని తనవద్దకు పిలవాలి.
- రెండవ వ్యక్తి నెమ్మదిగా అతని వద్దకు వెళ్తూ, ఎవరైనా తనను చూస్తూన్నారేమోనని చుట్టూ దొంగగా చూస్తూ నడవాలి. తీరా దగ్గరికి వెళ్ళిన తర్వాత ఆగి తన చేతులను హృదయంపై ఉంచుకుని ఒక్క క్షణం ప్రార్థిస్తున్న భంగిమలో ఉండాలి. తర్వాత వెనక్కి తిరిగి వెళ్ళిపోవాలి.
- వారేమి ప్రదర్శించారో ఊహించమని కోరండి. పశ్చాత్తాపం అంటే హృదయంలో మార్పురావడం. తన మార్గం నుండి వెనుదిరిగి వేరే దిశలో పాపం వైపుకు కాకుండా దానికి దూరంగా వెళ్ళడం.

**2. బాప్తీస్మం :** ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తికి బాప్తీస్మమిస్తున్నట్టుగా నటించాలి. (అందరూ అదేమిటో ఊహించి చెప్పాలి)

**3. దేవుని వాక్యం నేర్చుకోవడం మరియు బోధించడం :** ఒకరు బైబిలు గ్రంథాన్ని తెరిచి దానిలోని వాక్యాన్ని ఇంకొక వ్యక్తికి బోధిస్తున్నట్టుగా సంజ్ఞలు చేయాలి.(మిగిలిన వారు అదేమిటో ఊహించి చెప్పాలి)

**4. సహవాసం(ఒకరినొకరు ప్రేమించుకోవడం) :** ఒక అబ్బాయి మరొక అబ్బాయిని (అమ్మాయి మరొక అమ్మాయిని) కౌగిలించుకోవాలి. లేదా తమ ప్రేమను వ్యక్తం చేసే మరే పనైనా చేయవచ్చు.)

5. **రొట్టె విరుచుట(ప్రభురాత్రి భోజనం) :** ఒక వ్యక్తి మరొక వ్యక్తికి రొట్టెనిచ్చి ఆ తర్వాత ఒక గిన్నెను అందించినట్టుగా చేయాలి. రెండవ వ్యక్తి ఆరొట్టెను తిని గిన్నెలోనిది త్రాగినట్టుగా నటించాలి.( మిగిలిన వారు అదేమిటో ఊహించి చెప్పాలి)

6. **ప్రార్థన :** ఇద్దరు నిశ్శబ్దంగా ప్రార్థిస్తున్న భంగిమలో ఉండాలి. (అందరూ వారేం చేస్తున్నారో ఊహించి చెప్పాలి)

7. **ఇచ్చుట :** ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ఏదో ఇస్తున్నట్టుగా చేయాలి. రెండో వ్యక్తి ఎంతో కృతజ్ఞతాపూర్వకంగా దానిని అందుకున్నట్టు నటించాలి. (మిగిలిన వారు అదేమిటో ఊహించి చెప్పాలి)

అపొస్తలులు ఏం చేశారో వివరించండి. అపొస్తలుల కార్యముల గ్రంథంలో మీరు చదివిన వాటినుండి ఏవైనా సంఘటనలను ఎన్నుకొని వాటిని మీ సంఘానికి ఒక కథలాగా వివరించండి లేదా నాటికగా ప్రదర్శించండి. పెద్దలు, పిల్లలు కలిసి దానిని ప్రదర్శిస్తే ఎంతో అర్థవంతంగా ఉంటుంది. ప్రదర్శన తర్వాత ఏం నేర్చుకున్నారో విశ్వాసుల నడగవడి. ఫలితంగా వారేమి చేయాలని అనుకుంటున్నారో అడగండి.

**ప్రభురాత్రి భోజనం** వివరించడానికి అ॥కా 20:7 చదవండి. ప్రభురాత్రి భోజనాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పాటించడానికి విశ్వాసులు వారంలో మొదటిరోజైన పునరుత్థాన దినాన కలుసుకొనే వారని వివరించండి.

ఇద్దరు ముగ్గురుగా కూడి ప్రార్థించండి, సాక్ష్యమివ్వడంలోనూ, ఒకరినొకరు ప్రోత్సాహించుకునే విషయంలోనూ ప్రణాళిక రూపొందించుకొండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net